"ఈ జన్మలో ఇకరాను"

(శివ పేజీ తరువాయి)

యమున ఆ కొత్త యువకుని చూచి గబగబ లోని కెళ్ళిపోయింది. ఆ యువకుడు రెప్ప వేయకుండ ఓ క్షణం ఆమెను చూచి తనని తాను నర్దుకున్నాడు మళ్ళీ అప్పుడే కూచుని ఏదో వ్రాసుకుంటున్న శివరామయ్యగారు వచ్చి వారిని చూచి

"ఓ రామేశ్వర్యరావూ! అలా ఊడి పడ్డావేం?" అని పరామర్శిస్తూ లేచి వచ్చి ఆ వయస్సు మళ్ళినాయన్ని కౌగలించుకున్నారు ప్రక్క యువకుని చూచి.

"ఈ అబ్బాయి ఎవరు?"

"మన మాధవరావు పి.కె.న పుత్రుడు రఘుపతి!" ఏదో గుర్తు చేసికొని ఆశ్చర్యంతో.

"మాధవ్ కి ఇంతకొడుకున్నాడా, ఏంభాయబాబాన్నగారు బాగావున్నారా అన్నారు పూర్వ పరిచయానందంతో.

"మాధవ్ పోయాడు!' అన్నాడు రామేశ్వరరావు.

"అరే! ఎప్పుడు!"

"అదంతా తరవాత చెబుతా గాని, ముందు మాకు స్నానాలకు ఏర్పాటు చేయాలి!" అన్నాడు రామేశ్వరరావు. శివరామయ్య తన పొరపాటుకు నవ్వుకుంటూ

"పరిపోయింది. ఎప్పుడు బయలు దేరారో! కూచోండి కాఫీ తీసుకొని స్నానంచేద్దురుగాని!" అని ఎదురుగా కూచున్న శిరీష్ వంక చూచారు. శిరీష్ లోపలికెళ్లాడు అర్థమయినట్టు. వాళ్లిద్దరూ వేరో కుర్చీలోనే కూచున్నారు.

స్నానాలు, కాఫీలు అన్నీ అయిపోయాయి. రామేశ్వరరావు శివరామయ్యగారితో ఏకాంతంలో ఏవేవో చాలసేపు మాట్లాడారు. రఘుపతి ప్రయాణపు బడలికతో నిద్రపోయాడు. సుమతమ్మని చూచి పిలిచారు శివరామయ్యగారు. శిరీష్, ఈశ్వర్ ముగ్గురూ ఏకాంతంలో ఉన్నారు అమ్మేం చెపుతారోనని. ఓ రెండుగంటల సంభాషణ అయిపోయాక తల్లి గదిలోంచి బైటికొచ్చేప్పటికి ముగ్గురూ పట్టుకొని విషయం నిశ్చయించుకొని వెళ్లిపోయారు శాలేజీకి.

వివాహములకు-కొత్త స్టాక్
చీరలు
బ్లౌజ్ బట్టలు
మరియు మిల్లు బట్టలు
శ్రీలక్ష్మీ బాలకిష్టయ్య
చీరల బట్టల దుకాణం

పెండ్లికన్న ముందు - పెండ్లి తరువాత



45 సంవత్సరముల అనుభవముగల భారత దేశములోనే గాక ఇతర దేశాలలో పేరుగాంచిన శాస్త్ర చౌహాన్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) మగ వాండ్లుగాని ఆడవాండ్లు గాని గుప్తరోగములగలవారు డాక్టరుగారినిసంప్రదించి మొదటిదిన మె వారి క్రొత్త యౌవనము పొందండి డాక్టరుగారు అతల రోగులను బాగు చేసినవారు.

బాల్యపు చిన్నతనములో చెడువలనవల్లనైన మరియు పెద్దవయస్సులో బలహీనతవల్లనైన మరియు ఏ విధమువల్లనైన బలహీనము తగ్గినయెడల మీరు భయపడకూడదు. డాక్టరువద్దకు వచ్చి మీ జీవితము ఎప్పటికీ సుఖముగా సుఖంగోగలరు.

ముఖ్యవివరము:- ప్రతిఒక్క బలహీనత. జ్ఞాపకశక్తి లేదా మీరు తిన్న అన్నము శరీరానికి పట్టక బలహీనత ఉన్న యెడల మూత్రము యొక్క పరోగమైన, పైత్రి, దమ్ము, వివిధమైన మీకు సంతోషము లేకుండ బాగుగా చేయబడును. వరదుల బలహీనత బిజిలిమివవలలో చేయబడును. ఒకేరోజు బాగుగా చేయబడును సంప్రదించిన విషయము:-

ఉ॥ గం. 9-00 నుండి 1-00 వరకు మ॥ 4-00 గం. నుండి 7-00 వరకు

మేనేజర్ : కుల్దీప్ మెడికల్ హాల్ (1947 స్థాపితము)

మొఘలజాహిరోడ్, మోజంజాహిమార్కెట్ వద్ద. హైదరాబాద్ (ఏ.పి.)

(BAP)

చంద్రిక
ఆయుర్వేదిక్ టాయిలెట్ సోప్

శరీరానికి వింతసోయగాన్నిచ్చి, చర్మాన్ని ఆరోగ్యముగా నుంచడానికి చంద్రిక ఆయుర్వేద టాయిలెట్ సబ్బునే ఎల్లప్పుడు వాడండి.

తయారు చేయువారు:
S.V. PRODUCTS
SRINGALAKUDA (Kerala)
Branch: 5-8-186, Nampally Road
HYDERABAD-1
(phone - 32810.)

రమేశ్ తల్లి తన పెళ్లి నాటి కొచ్చేస్తామనే ఉత్సాహంతో.

* * *

యమున జీవితంలో కొత్తరుచులు కొత్త అనుభూతులు కొత్త అనురాగాలూ ఆరంభమయి ఆమెలో నవనవోత్సాహాన్ని నింపాయి తల్లిపోయినా తండ్రి తల్లిలా పెంచాడ ఆ తండ్రి పోయాక శివరామయ్యగారు గుండెల్లో పెట్టుక పెంచారు. సుమతమ్మ గారి మమతా స్రవంతిలో. అన్నయ్యల అనురాగంలో ఏలోటూ లేకుండా కొలనిలో తెల్ల కలువలా చల్లగా పెరిగిన యమున కా క్రొత్త జీవితం మరో రకపు మాధుర్యాలను అందిచింది ఆమెకన అదృష్టానికి ఉప్పి తబ్బిబ్బయి పోయింది తన చేతోరు ధ్యంగా పెంట చేసి పెడుతుంది భర్తకి తల్లిమమత నెరగని రఘుపతి యమున మమతానురాగాల్లో జీవితపు మాధుర్యాలను తన్మయుడై గ్రోలుతున్నాడు. మమతాస్వాదంలేని హోటలు తిండికి జనగణమన పాడ్డంతో సవత్తల్లి చేతి తిండిలాటి ఆ హోటల్ తిండికి బదులు కన్నతల్లి హృదయంలోని కరుణవంటి యమున చేతి వంటతో అతని ఆరోగ్యం అంచాలను దిద్దుకుంటోంది. మనసులో తియని భావ స్రవంతి నిరవధికంగా పరవళ్లుతొక్కుతూ దినమొకొత్తగా గడచిపోతోంది రఘుపతికి.

ఆఫీసుకెళ్ళడం, అక్కడ పని చేసికోడం, ఆఫీసు వదలగానే అనవసరపరుగ రకరాల స్నేహితులతో ఆ మలేని చెత్త చెత్త కబుర్లతో, అతి విలువైన సమయాన్ని వృధా పాడు చేసికొనే దుస్థితి తొలిగిపోయింది. ఆఫీసు వదలగానే తిన్నగా ఇంటికి బయలు దేరుతాడు. తోవలో పూల అచ్చిదగ్గర చమేలీలుతీసికొని తనకొరకు ఆసంతానురాగ వేత్రాలతో ఎదురుచూచే యమునను వెదక్కుంటూ వచ్చేస్తాడు. ఇదీ రఘుపతి జీవితంలో వచ్చినమార్పు.

* * *

రఘుపతి జ్వరంతో వారం దివాల నుండి లేవడంలేదు. టైఫాయిడ్‌లోకి దిగుచుతుందనే అనుమానం తొలగిపోయినా జ్వర తీవ్రత మాత్రం తగ్గడం లేదు. యమున కంటికి రెప్పలా చూచుకుంటోంది. ఇరవై రోజులు గడచలా అతని మంచాన్ని వదలడంలేదు. సమయానికి మందులిస్తూ, అవసరమయినప్పుడు విసరుతూ, పాదాలు రాస్తూ, ఫాన్ని నియురుతు సేవచేస్తోంది. ఆమె సేవలో అంతటి జ్వర తీవ్రతనూ భరించేస్తూ తన కొరకు యమున అంతగా కష్టపడిపోతుందనే బాధతో,

"యమునా, నీవు తిండి మానేసి నాకు సేవ చేస్తున్నావు ఎంత నీరసించిపోయావో చూశావా?" అంటాడు.

"అబ్బే, నాకేం? నేను బాగా నే ఉన్నాను మీకు జ్వరం తగ్గిపోతే అదే చాలు!" అంటుంది యమున అమాయికంగా. రఘుపతి ఆమె ఆదరణముందు పసివాడయిపోయి మరి నోరెత్తలేదు.

"యమునా! ఇంత నిస్వార్థంగా సేవచేయడం ఎలా అలవరచుకున్నావు?" జ్వరం తగ్గముఖంపట్టడంతో మాటాడాలనే ఉత్సాహంతో అడిగాడు.

"నేను నిస్వార్థినికాలేను. నేను పరమ స్వార్థిని!" అంది గంభీరంగా.

"ఏమిటి నీ స్వార్థం యమునా!" అన్నాడు ఆశ్చర్యంగా రఘుపతి.

"మీరే!" అంది అతని కళ్ళల్లోకి ప్రశాంతంగా చూస్తూ. రఘుపతి వళ్లు జలదరించింది. మనసు పులకరించింది. హృదయం పొంగింది. చివరికి కన్నులు నిండాయి. తన అదృష్టమే యమున రూపంలో అవతరించిందనుకున్నాడు. విద్యుత్‌లాటి శక్తి అతని శరీరంలో ప్రవహించింది. ఏ జబ్బూలేని ఆరోగ్యవంతుడిలా లేచి కూచొని యమున తలను తన రెండు చేతుల్లోకి తీసికున్నాడు ఆమె ఫాలాన్ని చుంబించాడు. యమున చేయూతనిచ్చి పడుకోబెట్టింది అతను కళ్లుమూసుకున్నాడు ఆనందపారవశ్యంతో.

"యమునా?" పిలిచాడు భగవంతుని ముందు భక్తుడిలా ఆర్ద్రతతో.

"ఊఁ!" శాంతంగా పలికింది యమున.

"నన్నెప్పుడూ ఇలాగే చూస్తావా?" అన్నాడు అపయత్నంగా; యమున తృళ్ళిపడింది అలాటి ప్రశ్న వస్తుందనుకోలేదామె అయినా తమాయించుకుంది.

"నే నెప్పుడూ మీ పాదదాసిని!" అంది ఓదార్పుగా, అభయంగా. రఘుపతి తృప్తిగా కళ్లుతెరిచి యమున ముఖంలోకి చూచాడు. యమున మందహాసం చల్లగా చంద్రకిరణాల్లా తాకి రఘుపతి హృదయాన్ని అడిపిని నిమిరింది.

ఆనందం అధికమయినప్పుడు, అదరణ హద్దులు మీరినప్పుడు, అనురాగం అవధులు దాటినప్పుడు మానవ హృదయం ఏదో అవ్యక్తమైన శంకతో కంపిస్తుంది. భయపడుతుంటా సుఖం శాశ్వతంగా ఉంటుందా! అని.

"నే నదృష్టవంతుడ్ని!" అని కళ్లు మూసుకున్నాడు రఘుపతి. నీరసించిన శరీరం నిద్రపోయింది యమున కూడా అక్కడే అలాగే భర్త మంచం వట్టి మీద తల పెట్టుకొని కళ్లు మూసుకుంది. అలాగే నిద్ర పట్టిపోయింది విశ్రాంతి లేని శరీరానికి.

* * * *

చమేలీలు యమున చేతిలో పూస్తూ వస్తున్న ఆమె కళని చూచి

"ఏమిటో విశేషం దేవిగారెందుకో ఇవాళ చాలా ఆనందంగా కనబడుతున్నారు!" అన్నాడు రఘుపతి తమాషాగా ఆమెను చూస్తూ.

"రోజూ కనేవా?", అంది ముసిముసిగా నవ్వుతూ

"రోజూ సంతోషం మా మూలు చెన్నెలయితే ఈ రోజుది పౌర్ణమి చెన్నెల!" అన్నాడు. ఆతల్లో అతని దృష్టి టేబిల్ మీద చిందిపడిన కవరు ప్రక్కన చేరెరెప కొట్టుకుంటున్న ఉత్తరం మీద పడ్డది

"ఎక్కడ నుండో ఉత్తరం వచ్చినట్టుంది!" అన్నాడు దాన్ని తీస్తూ.

"చదవండి మీకేతెలుస్తుంది ఇంతలో నేను కాఫీ చేసుకొస్తా!" అంటూ లోపలి కెళ్ళిపోయింది యమున రఘుపతి కుర్చీలో కూచూని ఉత్తరంచదవడం మొదలు పెట్టాడు ఆ ఉత్తరం చదవడంతోపాటు అతని ముఖంలో ఏవేవో మార్పులొస్తున్నాయి. బొమలు ముడిపడుతున్నాయి. ఫాలం ముడతలు పడుతోంది. శ్వాసనిశ్వాసలు వేగాన్నందుకుంటున్నాయి. నిట్టూర్పులు ప్రారంభించాయి. మొఖానికి ముఖమీద కళ మలినమయి పోయింది. ఉత్సాహం అడుగంటి నట్టయింది అయినా అడుగంటిన ఉత్సాహాన్ని పెకలించడానికి ప్రయత్నిస్తున్న ముఖం పేల పేల బోతూ చూచే వాళ్ళకి పట్టుబడిపోతోందాఅన కోడానికి ప్రయత్నిస్తున్న దొంగలా యమున కాఫీ కప్పు అంది చింది. వంచిన ముఖం ఎత్తకుండానే అందుకున్నాడు

"చదివారా?" అంది సంతోషంగా.

"ఎవరి అన్నయ్య?" అన్నాడు లయ తప్పిన పాటలా ఉందతని ప్రశ్న. కంఠంలోని ధ్వని. అదేదీ గమనించని యమున పహజ ఉత్సాహంతో.

"మా కేదార్ అన్నయ్య!" అంది గర్వంగా.

"శివరామయ్యగారి పెద్దబ్బాయి కదూ?"

"అలా అడుగుతారేమిటి? మీరు పెళ్ళి చూపుల కొచ్చినప్పుడు చూడాలుగా?" అంది నవ్వుతూ ధర్మ మతిమరుపు తనానికి.

"చూచుటాను కాని అట్టే పరిచయం లేకపోడంతో గుర్తులేదు!" అన్నాడు బట్టలు మార్చుకుంటూ యమున మీరిన వంట పూర్తి చేసికొని భర్తతో కబుర్లాడుకోవచ్చుకదా అని లోపలి కెళ్ళిపోయింది కాని రఘుపతి అంతరాంతరాల్లో హృదయ తంతువు తెగి కృతి తప్పి నట్టయింది. అతకకుముందు యమున ఏ పని చేసి కుంటున్నా వెనకే వెనకేతిరుగుతూ తాను చూచిన, చేసిన విశేషాలు డైరీలా చెప్పుకు పోయేవాడు. కాని అప్పుడు మాత్రం అతని గొంతు పలకడం మానేసింది. నాలుక కదలడం మానేసింది. పెదవులు శిలా ప్రతిమల్లా మొదలడం మానేశాయి. అతని బుర్రలో నిప్పులు రెచుగుతున్నాయి ఆలోచనాపరంపరలు.

పసితనం. మాతృవియోగం, సవత్తల్లి నిర్దాక్షిణ్యమైన పెంపకం తండ్రి అనాదరణ. సవతి చెల్లెళ్ళ పోళనలో మోటుగా, కటువుగా దొంగగా. పెళితిగా పెరిగి, జీవితం, దయా దాక్షిణ్యాలు తెలియకుండా పెరిగిన ఫలితంగా ఎదటి వారిని ద్వేషించడం, తన కంటే మంచి వాళ్ళ మీద ఈర్ష్య పడ్డం. తనకంటే బలహీనులను హింసించడం, తల్లి విడ్డలనిబంధం. సోదరీ సోదరుల బాంధవ్యం. బందు మిత్రుల అంతస్తులు. అసలు అడమగ విలువలు తెలిసికోలేక పోయిన బాల్య జీవితపు బండతనం యౌవనంలో కాడు తెంచేసుకున్న గొడ్డు లాటి జీవితానికి పునాది వ్రేయడం జరిగిది.

గుండెల్లోకి తీసికొని మమతతో మంచిని బోధించే మాతృమూర్తి లేకపోవడంతో అవ్రోసిన ఆ బీజం యిపోయింది జీవితం ఎదోసమాజం కొరకు చదువుల్లో పెసనా వచ్చిన చదువు మాత్రం అవివేకమే సుగంధం లేని ఆడిని మలె లాటి సంస్కార రహితమైన చదువులు దుర్చరిత్రకి పునాది లేశాయి. ఎటుపోతే మనకేం? ఏమయితే మనకేం?" అనే పెంపకంలో రౌతులేని గుర్రమయి పోయింది రఘుపతి జీవితం. అయినా జీవితపు చేదు అనుభవాలు ప్రపంచంలో మంచికోసం గాలించడం మొదలు పెట్టాయి. కాని పచ్చ కామెర్ల రోగిలా లోకమంతా పచ్చగానే కనిపించేది రఘుపతికి.

* * *

నిమలతో కలిగిన మోహ బంధాన్ని పవిత్ర ప్రేమ బంధంగా భ్రమించి కొద్ది నెలలకే దయానందుడితో ఆమె కేదో నేను సంబంధం ఉందని తోటి మిత్రుడు చెప్పడంతో, అవునా కాదా అనే ఆలోచన లేకుండా క్రూరంగా ఆమెకిచ్చిన మాటను మర్చిపోయి తన ప్రమాణాలకి తిలోదకాలిచ్చి ఓ అరు మా సాలపాటు మానసిక వ్యధతో బాధ పడిన రోజులు .....

ఆమె ఓ ఆఫీసులో క్లర్కు. ముసలి తలిదండ్రులను పోషించుకుంటూ, సమాజంలో నీచదృష్టుల నుండి తనను తాను రక్షించుకుంటూ జాగ్రత్తపడి చేస్తోంది. సోదరకమే ఆమె వివాహానికి అడ్డు తగిలింది. అతనగాని అందచందాలకు లోటయిగాని, గుణగణాలు లేకపోయిగాని కాదు. ఎన్నోరోజులు దయానందుడు ఆమెను పెళ్లాడి ఆమె తిరస్కారానికి గురయి చివరికి చేసిదిలేశ ఆమె మీద సంమానికింత శంక కలిగించి ఏ యోగ్యత లేకపోయినా. మగవాడనే యోగ్యతతో ఓ ధనవంతుల పిల్లని పెళ్లాడి సుఖంగా జీవితం గడుపుతున్నాడు. లోకంచూచిందల్లా ఆమెపైనుక దయానందుడు నవ్వడం ఆమెని పలకరించడం. ఆమె చేతికి కాగితపు ముడతలు అందించడం, కాలు లోకానికామా తెంఆధారాలు. అల్లుకుంటికి పెద్ద పొదను.

ఆమెతో పరిచయం చేసికోవాలని తహతహలాడాడు రఘుపతి అందుకు కారణం కొద్దిరోజులం విడువకుండ ప్రతిరోజూ ఆఫీసుకు వెళుతూ వస్తూ చూడ్డం చూపులకామె నచ్చడం అంతే. ఓనాడు తన స్కీమును తెల్లకాగితంమీద పొందుపరచి అందించాడు. జవాబు రాలేదు. మళ్లీ అందించాడు జవాబు రాలేదు. అలా ఎన్నోసార్లు జరిగింది. చివరికి కన్నీటితో ఆమెను బతిమాలుకోగలిగాడు అంతే. ఇంక స్త్రీ తన సర్వస్వం అర్పించడం పురుషుడు హక్కుగానూ. అధికారంగానూ దోచుకోడం తరవాత విశ్వాసమాతకత చూపి, తనను తాను మర్చిపోయి తాను వ్యాయాధికారిలా స్త్రీ తప్పును నిర్ణయించడం. అదీ పరిపాటి. అంతే జరిగింది రఘుపతి విమల విషయంలో. విమల మోసపోయి విహాహంమీద రోత కలిగి అలా యంత్రంలా జీవితాన్ని గడుపుతోంది విధిలేక. కాని లోకం వూరుకోలేదు. అంటుంది

"విమలది మంచి చరిత్రకాదు!" అని అందుకే మేమో "లోకంగుడ్డి" దంటారు.

లక్ష్మికి పద్దెనిమిదేళ్లు టాయి అనాథారి కాదు. తండ్రిదుడు. తల్లి. ఇద్దరు తమ్ముళ్లు ఇద్దరు చెల్లెళ్లు ఆస్తి లేదు. పోషించే మగ దక్షత లేకపోవడంతో బ్రైనింగ్ అవకాశ తప్పలేదు. పనులమ్మ పని చేయకా తప్పలేదు. తమ్ముళ్లను గొప్పవాళ్ళని చేయాలని. చెల్లెళ్ళను యోగ్యురాళ్ళను చేయాలనీ లక్ష్మి కోరిక, అదే తనలక్ష్యం, ధర్మంగా పెట్టుకుంది లక్ష్మి అయినా.....

చాలమంది యువకులు ఆమె వెంట పడ్డారు. ప్రేమలేఖలు వ్రాశారు. ఎంతయినా ఆమె సమాధానం త్రోసిపోయే టప్పటికి వాళ్ళల్లో పగ పడగెత్తింది. అయినా ఏమి చేయలేకపోయారు. ఆఖరు కోపని మాత్రం చేయగలిగారు వాళ్లు ఆమె పేరును గోడలమీది కెక్కించారు గోపి పేరుకు పక్కనే

గోపి లక్ష్మిని 'అక్కా' అంటాడు అతనికామెయందుభక్తి గౌరవం, ఆమె కష్ట మఖాల కాదుకుంటాడు. కష్టాల పుట్టయిన ఆమె జీవితానికి గోపి సోదర వాత్సల్యం, సానుభూతి. ఆప్యాయం ఎంతో శాంతినిస్తాయి. గోపికి టైఫాయిడ్ వచ్చినప్పుడు లక్ష్మి సెలవుపెట్టి సర్వసేవలూ చేసింది. ఆడపిల్లలు లేని గోపి తల్లిదండ్రులు లక్ష్మి సహాయానికెంతో కృతజ్ఞత చూపారు. ఆమె యందు హారికపాత్రమైన పుత్రికావాత్సల్యం కలిగింది. గోపికంటెకూడా ప్రియమైన స్థానాన్ని పొందిందా ఇంట్లో లక్ష్మి.

తరవాత గోపి తలిదండ్రులు కలరా గురయినప్పుడు ఎంతో సేవచేసి దిలక్ష్మికి అయినా వాళ్లు బ్రతక లేదు. ఇంక లక్ష్మి గోపికి తలి కూడా అయిపోయింది గోపికి లక్ష్మి దైవ సమానురాలయి పోయింది. ప్రేమ భగవంతుడై తే భగవంతుడా ఇద్దర్ని చూచి హర్షంతో పులకిస్తాడు. జాలిలోకం!...

నిరహద్దు పోరాటం ప్రారంభమైంది దేశంపిలువునిలో గోపి వెళ్ళిపోయాడు. మిలటరీలో చేరి పోయినట్టు అక్కకి ఉత్తరం వ్రాశాడు. లక్ష్మి విచారించే లేదు. తమ్ముని దేశ భక్తికి ఆనందం పరవళులాయింది. నెలనెలా ఆమెకిడబ్బొస్తుంది తమ్ముని దగ్గర నుండి ఇరుగు పొరుగు గుసగుసలకి లక్ష్మి తల్లి దుఃఖిస్తుంది. తన బిడ్డ మంచి చెడ్డలు తెలిసిన తలి. కావడంతో బిడ్డ ఎదుట తన బాధని పడజాలనుకునేది లక్ష్మికి తన పెళ్ళి కంటే సోదరీ సోదరుల అభివృద్ధే ప్రధానం అందుకే ఆమెకి పెళ్ళి ప్రసక్తి లేదు.

మిలటరీజవాన్-పైనాదురాక్రమణ-పాకిస్తాన్ ప్రక్క పాటు - అజ్ఞాత శత్రువుల వాంచి చూపు -ఎప్పుడెలా ఉంటాయో పరిస్థితులు? ఏమవుతాని కాదుణం తన దేశం కోసం బలిపీఠం మీద సిద్ధంగా ఉంటే జవాన్‌కి పెళ్ళి ఓ సమస్య. అతని పెళ్ళి అటు దేశానికి గాని, ఇటు కుటుంబానికి గాని సరైన న్యాయం చేకూర్చలేక పోవచ్చుఅందుకే తను వివాహం చేసికోనంటాడు గోపి.

లక్ష్మి తన ఇంటి పక్కకొచ్చిన రోజు మొదలు ఆమెగురించిన స్టడీయే రమ పనికి స్టడీ నెమ్మదిగా మోహం గా మారి మోహం వ్యామోహమయి ఆమెతో పరిచయానికి ప్రాకులాడింది పరిచయం సాధించాక సినిమాలాహ్వానించాడు. పిక్‌నిక్‌లకి పిల్చాడు. ఆమె హాటన్నిటినీ తోసిపుచ్చింది.

అర్ధరాత్రివేళ అనుకోకుండా చివరి తమ్ముడికి ధనుర్వాతం. డబ్బులేనిదే సేమ తీసుకోనన్నాడు డాక్టర్. మరోదారి లేక రఘుపతి వాకిట్లోకొచ్చింది లక్ష్మి అప్పు కొరకు. అప్పుగా అడిగినా స్నేహపాత్రంతోసంటూ డబ్బిచ్చాడు రఘుపతి అతని మనసుతో ఏమున్నా "ఆమె కనవసరం, అప్పుడు ఆమెకు కావలసిందిడబ్బు తీసుకుంది. బయలుదేరింది. పెద్ద ఉరుము ఝుంఝూ మారుతంలాటి గాలి. మెరుపులు ప్రళయసూచకంగా నలువైపుల చీకటిపూసుకుంది ప్రకృతి. వాన ఉధృతంతగ్గేవరకు లక్ష్మికి అక్కడ తలదాచుకోకతప్పలేదు. ఆమె ఆనదిలో ఓమూల నిలబడ్డది. ఎలక్ట్రిక్ లైట్లు ఆరిపోయాయి. మేఘం గర్జించింది. ఓ పెద్ద మెరుపులో కంటిచూపు పూర్తిగాపోయినట్టయింది లక్ష్మిని చికిటి చుట్టేశింది పెనగులాడి పి దాదాపు నిండుచూలాలు గోపి కూలిపోయింది కుప్పలా లక్ష్మి.

ఒకాడు గోపివచ్చాడు లక్ష్మిగోసిల అనుభవాన్ని రఘుపతి కళ్లు తమ దృష్టితోచూచాయి. అంతే ఆమె అతని దృష్టినుండి దిగజారిపోయింది. స్త్రీఅంటే ఓ గడ్డివరక రఘుపతి దృష్టిలో. లక్ష్మి ఓవాడు కనబడలేదు గోపి వెదికి వెదికి కళ్ళల్లో కన్నీరు మిగుల్చుకొని వెళ్ళిపోయాడు. తెలియని ఆవేదనతో నిండిన గుండెతో కనిపించని ఆమెకి ప్రణామాలుచేశాడు. అలావెళ్ళిపోయినవాడు మళ్ళీ ఈ నాటికికాలేదు గోపి.

ఆ రెండోరోజు జనరల్ హాస్పటల్ కి చేర్చబడింది హుస్సేన్‌సాగర్ లో దొరికిన స్త్రీ శవం. అందరూ వెళ్ళి చూచారు రఘుపతికూడా చేరాడక్కడికి. అప్పుడే అతని చెవుల్లో పడ్డయి.

"పాపం ఐదవమాసం!" అన్న స్టాఫ్ మాటలు

"ఎవడో మోసంచేశాడు!" అన్నాడు పోలీస్ అధికారి అతిసహజ గా రఘుపతి గబగబ ఆశవం దగ్గర కెళ్ళి చూచి నిలువునా కంపించిపోయాడు. తలవంచుకొని చరచర వెళ్లిపోఖూడక్కడినుండి.

పైపంఘటనలు ఒక్కొక్కటి సజీవంగా కదిలేచిత్రంలా కళ్లెదుట నిలచాయి. అలా అస్మృతి చక్రంలో తిరుగుతోందిబుర్ర. డాబాపిట్ట గోడకానుకొని ఆకాశంలో చంద్రుణ్ణి మిగబోతున్న మబ్బు ముక్కల్నితదేకంగా చూస్తూ నిలబడ్డాడు. యమున పైకిరావడం, తనకొరకు ఎదురుచూస్తూ డాబామీద తనకిరువైపులాంనే కూరోడం, చివరికి అక్కడేపడుకొని నిద్రపోవడం ఏదీకాలెయలేదు రఘుపతికి. తిరువు అరుస్తూ తనచెత్తి మీదిగా పోడంతో రఘుపతి ఉలోకంతో పడ్డాడు క్రిందికి దిగిపోడానికుంటే డాబామీద యమున కనిపించింది. ఆమెను లేపాడు ఇద్దరూ క్రిందికెళ్ళారు. యమున భోజనానికి పిలిచింది. రఘుపతి ఆకలిలేదని అలాగేపడుకుండి పోయాడు. యమున ఎంత ప్రయత్నించినా కారణం తెలియలేదు. కాని భర్తమనసు చికాకుగా ఉందనిమాత్రం గ్రహించింది. అదుకు కారణం ఆమెకి అర్థం కాలేదు. మనసు కావులేక ఆమెకూడా అలాగే నిద్రపోయింది భోంచేయకుండా.

(ముగింపు వచ్చేసంచికలో)

ఆదర్శ జీవితం

(శివ పేజీ తరువాయి)

ప్రశాంతంగా, నిదానంగా పనిచేసికుంటాడు."

"నేను అతనితో మాట్లాడవచ్చునా? అతని జీవిత వివరాలను గురించి తెలుసుకుంటాను."

"అట్లా గే" నంటూ పాఒక కేక వేశాడు.

"కాకా యిక్కడకు రా. మాతో బాటు పానీయం త్రాగు. నీ భార్యను కూడా తీసికొని రా." అంటూ పాచెప్పాడు.

ఎలియస్ భార్యాసమేతంగా వచ్చాడు. యజమానికి అతిథులకు నమస్కరించాడు. ప్రార్థనచేసికొన్నాడు తలుపు దగ్గరగా కూర్చున్నాడు భార్య కన్నీ వెనుకల యజమాని భార్య వద్ద కూర్చున్నది ఎలియస్‌కు ఒకప్పుడు గుర్తుపుపాలతో చేసిన డ్రింకుయిచ్చారు, ఎలియస్ కృతజ్ఞతతెల్పి త్రాగాడు.

"కాకా. మిమ్ములను చూస్తే నీకు విచారంగా పుట్టుదనుకుంటాను. నీ పూర్వపు ఔన్నత్యం గుర్తుకువచ్చి బాధపడజాపనుకుంటాను". అన్నాడు అతిథి.

"సుఖ దుఃఖాలను గురించి నేను చెబితే మీరు నమ్మరు, నా భార్యను అడగండి చెబుతుంది. ఆమె హృదయంలో ఉన్న సంగతులు చక్కగా తెలుతుంది. యదార్థాన్ని మరుగుబర్చకుండా అంతా నిజమాట్లాడుతుంది". నవ్వుతూ అన్నాడు ఎలియస్.

"అవ్వా గతంలోని మీ సౌభాగ్యాలు, యిప్పుడు మీ దీనపరిస్థితి పోల్చిచెప్పండి" అన్నాడు అతిథి కర్చీఫ్ వైపు చూస్తూ.

"నా మనిలాగు నేను గత యాబదివత్సరాల నుంచి ఆ సంతోషం కోసం వెదుకుతున్నాం. కాని దాని సంగతి తెలుసుకొనలేకపోయినాం. మా ఆస్తీ పాస్తులన్నీ పోయినాయి. రెండు సంవత్సరాలముందే కూలీలుగా పనిచేస్తున్నాం యిప్పుడే మేము హాయిగా కాలక్షేపం చేస్తున్నాం, ఈ ఆనందం. ఈ సంతోషం గతంలో మాకు లేదు. యిప్పటి మాదిరిగా పుణ్యాలనే మాకాంక్ష" అన్నది.

అతిథులంతా ఆశ్చర్యపోయినారు యజమాని కూడా విస్మయపోయినాడు. అతడులేచి కర్టిన్ తొలగించి అప్పుముఖంపైపు చూచాడు. ఆమె రెండు చేతులతో దండం పెడుతూ భర్త వైపు చూస్తూ నిలబడ్డది భార్యాభర్తలిద్దరూ ఒకర్ని చూచి ఒకరు నవ్వుకున్నారు.

"నేను నిజం చెబుతున్నాను. అస్థిశతాబ్దం సుఖం కోసం ప్రాకులాడాం మాకు భాగ్యం వున్నంత సేపు దాన్ని తెలుసుకొనలేక పోయినాం. యిప్పుడు మాకేమీ లేదు. హాయిగా వున్నాం. యిది తమా షాగా చెప్పటంలేదు". అన్నది అవ్వ.

"మీ సుఖం ఎందులో ఉన్నది?"

"యిప్పుడు ఉన్న స్థితిలోనే మాకు సంపద వున్నప్పుడు మాకు ఒక క్షణం కూడా తీరక వుండేది కాదు ఉఖ్ఖటి మాట్లాడుకొనటకు కూడా వీలుండేదికాదు. దైవాన్ని గురించిగాని ఆత్మలను గురించి గాని ఆలోచించుటకు అవకాశ ముండేదేకాదు. యిప్పుడు అసెక్షణం అతిథులు వస్తున్నారు. వాళ్లకు మర్యాదచేసి గౌరవించటం వల్ల యిగా వున్నది. పనిచేసేవాళ్ళంతా సక్రమంగా పనిచేస్తున్నారో లేదో చూచుటకు యిప్పుడు విలున్నది అప్పుడు మేము పాపం చేశాం. అంతా భయంగా వుండేది తోడేలు మేకను ఎత్తుకుపోతుందని, దొంగలు సంపదను దోచుకుంటారని, నిద్రలేకుండా కాపలా కాచే వాళ్ళం ఎప్పుడూ ఆందోళన తగాటు పడేవాళ్ళం. క్షణంఒకయుగంగావుండేది అన్ని సమస్యలుగానే వుండేవి మనకాంతులు కోల్పోయినాం. ఒకదానివెంట ఒకటి రకరకాలైన సమస్యలు వేధిస్తూ వుండేవి. నా భర్త నేను కలహించుకుండేవాళ్ళం. ఒకరిమాట ఒకరికి కలిసేదికాదు. వారొకటి చెబితే నేనొకటి చెప్పేదాన్ని అగీకారము టూ వుండేది కాదు. తత్ఫలితంగా అనేక యిబ్బందులు వచ్చేవి. తరిమి తరిమి వెంటపడేవి పాపాలు చేసేవాళ్ళ. స్థిమితంలేక మనశ్శాంతిని కోల్పోయి నానా అగచాటు పడేవాళ్ళం. యిప్పుడున్నాంతా యిప్పుడున్నాయి యిప్పుడున్న ఆనందం. సంతోషం గతంలో లేదు"అన్నది

"అసలు జీవితమ్యం ఏమిటి? ప్రశ్నించాడు అతిథి.

"ఇప్పుడు మేమిద్దరం ఉదయమే లేస్తాం" సంతోషంగామాట్లాడుకుంటాం ప్రశాంతంగా కాలం గడుపుతున్నాక. మా యజమానికి ఏ మాత్రం నష్టం రాకుండా. సంతోషపడేటట్టుగా పని చేస్తాం. మాకు కడుపునిండా తిండి వంటినిండా బట్టా యిస్తున్నారు శీతకాలంలో చలిమంటకు తన్నీరుకొస్తున్నారు దైవప్రార్థన చేసికోటానికి ఆత్మలను గురించి విచారణచేసికొనుటకు విశ్రాంతిగా మాటాడుకొనుటకు యిప్పుడు మాకంతో అవకాశమున్నది గత యేడాది సంపత్సరాలనుంచీలేని ఆనందం యిప్పుడు మాకు లభించింది ' అని చెప్పింది అవ్వ ఆమెమాటలకు అతిథుల కాశ్చర్యపోయారు

"నేనొక హితులారా నన్నడిగితే యిది తమాషాగాకాదు పోస్టం అంతకన్నా కాదు. యిది జీవిత పరమార్థం యిది జీవిత సత్యసత్యం ప్రారంభంలో మా సంసారంతా పోయినందుకు మేమెంతగానో విచారపడ్డాం కాని యిప్పుడు ఆ భగవంతుడు మాకు సత్యమార్గాన్ని చెబుగుబాటను చూపాడు. యిదంతా చెప్పిది మమ్ములను ఓదార్చుటకుకాదు. అందరికోసం. శాస్త్రాన్ని ఎరాన్నిసమసించి జీవితాన్ని ఆనందం కిసుకోమని పాపము కలంగుంచి బయట నడమని పెతలు పొతలు కడుడా పోయినా కాలంగడవమని" అంటూ ఎలియస్ చెప్పాడు.

"ఎలియస్ యదార్థాన్ని చెప్పాడు, సత్యస్వరూపాన్ని గురించి జీవిత ధ్యేయాన్ని గ